

కడెంలో 'ప్రజావాణి'కి అధికారుల గైర్హాజరు

కడెం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : కడెం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, సమస్యలను పరిష్కరించేందుకు మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కడెం రిజర్వాయర్‌లో బోటింగ్
చారిత్రక కట్టడం
బాసర పుణ్యక్షేత్రం
చారిత్రక కోట

నిర్లక్ష్యం నీడన.. నిర్మల్ టూరిజం

నిధులు లేక నిర్మలమైన ప్రాంతం నిరుపయోగంగా మారింది. జిల్లా పర్యాటకం ప్రశ్నార్థకమైంది. గత పాలకులు ప్రణాళికల వద్దే నిలిచిపోగా, నేటి పాలకుల పైనే నిర్మల్ టూరిజం అభివృద్ధి ఆధారపడింది. జిల్లా బాసర అమ్మవారితో ఆధ్మాత్మికం.. కడెం, కుంటాలలో సుందర ప్రదేశాలు, పలు చారిత్రక కట్టడాలను కలుపుకొని ఏర్పాటు చేసిన కారిడార్‌ను పూర్తిచేయాల్సి ఉంది.

- పర్యాటక ప్రదేశాల్లో కనిపించని వసతులు
- నిర్మల్‌లో హరిత రిసార్ట్ నిర్మాణ పనులకు బ్రేక్
- నిధుల కొరతతో ముందుకు సాగని పర్యాటక అభివృద్ధి

నిర్మల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : అపారమైన ప్రకృతివనరులు, చారిత్రక కట్టడాలు, పురాతన దేవాలయాలకు నెలవుగా ఉన్న నిర్మల్ జిల్లాను కేంద్రంగా చేసుకొని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం టూరిజం కారిడార్ ఏర్పాటుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగానే అప్పటి పర్యాటక శాఖ కమిషనర్ సైతం నిర్మల్ జిల్లాలోని టూరిస్టు ప్రాంతాలను సందర్శించి కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందింపజేశారు. దాదాపు 50 కోట్ల రూపాయలతో ఈ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలని తలపెట్టారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను కలుపుతూ రూట్ మ్యాప్‌ను సైతం సిద్ధం చేశారు. రైల్వే సౌకర్యం ఉన్న బాసర నుంచి ఇటు కవ్వాల్ అభయారణ్యం అటు కుంటాల వాటర్ ఫాల్ వరకు ఈ రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. నిర్మల్ టౌన్‌ను కేంద్రంగా చేసుకొని మూడువైపులా ఈ టూరిజం కారిడార్‌ను అనుసంధానం చేయాలని తలపెట్టారు. ఇందులో భాగంగానే బాసర సరస్వతి దేవి ఆలయం అభివృద్ధికి 50 కోట్లతో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేశారు. దీని కి అనుగుణంగా ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అప్పట్లో భావించారు. బాసర సరస్వతి దేవి ఆలయం నుంచి మొదలుకొని మార్గమధ్యంలోని కదిలి పాపహరేశ్వరాలయం, కాల్వ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి ఆలయంతో పాటు మామడ మండలంలోని చారిత్రక బూరుగుపల్లి రాజ రాజేశ్వరాలయాన్ని కలుపుతూ ప్రతిపాదన రూపొందించారు. అలాగే నిర్మల్ టౌన్‌లోని గండి రామన్న సాయి బాబా మందిరం, మల్లన్న గుట్ట హరిహర క్షేత్రంను ఈ కారిడార్ పరిధిలోకి చేర్చారు. చారిత్రక దే వాలయాలన్నింటినీ సందర్శించే విధంగా టెంపుల్ కారిడార్‌ను రూ పొందించిన అధికారులు ఇక సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు, కోటలు, బురుజులను కలుపుతూ కారిడార్‌ను విస్తరిం చారు. నిర్మల్‌టౌన్‌లోని శ్యామ్‌ఘడ్, బత్తీస్ ఘడ్ లను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకట్టుకో వాలని భావించారు. దీనికోసం గాను ఈ రెండు కోటల వద్ద కొంతమేర పనులు కూడా చేపటా ్టరు. ముఖ్యంగా శ్యామ్‌ఘడ్ వద్ద ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన లైటింగ్ ఆగిపోయింది. అలాగే కోట లోపల కూడా కొంత అభివృద్ధి పనులను చేపట్టారు. దీంతో పాటు ఈ కోట వద్ద పర్యాటకశాఖ టూరిస్ట్ ప్లాజాను కూడా నిర్మించింది. ప్రస్తుతం టూరిస్ట్ ప్లాజా నిరుపయోగంగా మారింది. పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఈ కోటను సందర్శించేందుకు పర్యాటకులు వెనుకాడు తున్నారు. ఇక్కడ నుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టు, సోన్ గోదావరి పాత బ్రిడ్జి, కడెం ప్రాజెక్టులను కూడా ఈ కోటలకు లింకేజీ చేశారు. కడెం ప్రాజెక్టు సందర్శన తర్వాత కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించే విధంగా ఈ టూరిజం కారిడార్‌లో ప్రతిపాదించారు. దీంతో పాటు నిర్మల్ సమీపంలోని కుంటాల వాటర్ ఫాల్, పొచ్చెర వాటర్ ఫాల్‌ను కూడా ఈ టూరిజం కారిడార్ పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే ఇప్పటివరకు కూడా ఏ ఒక్క టూరిజం ప్రదేశం వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట లేదన్న ఆరోపణలున్నాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అధికారులు పనులు చేపట్ట లేకపోయారు.


బాసర సరస్వతి అమ్మవారి మూర్తి విగ్రహం

నిధుల విడుదలపై బీఆర్ఎస్ సర్కార్ నిర్లక్ష్యం...

రెండేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లాలో టూరిజం కారిడార్ కోసం సంబంధిత శాఖ అధికారుల చేత ప్రతిపాదనలు రూపొందింపజేసింది. దీనికోసం గాను రూ.50 కోట్లతో అంచనాలను సైతం అధికారులు తయారు చేశారు. అయితే ఈ ప్రతిపాదన లకు అనుగుణంగా రాష్ట్ర టూరిజం శాఖ కమిషనర్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు ఇక్కడి పలు పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. ఈ ప్రదేశాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా సూచనలు జారీ చేశా రు. అలాగే నిధులు మంజూరు విషయమై అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వానికి నివేదికలు అందించారు. ఎక్కడ కూడా నయా పైసా విడుదల చేయకపోవడంతో ఈ ప్రతిపా దనలు నిలిచిపోయాయి.

నిలిచిపోయిన హరిత రిసార్ట్ నిర్మాణం...

టూరిజం కారిడార్‌ను రూపొందించే క్రమంలో నిర్మల్‌ను సెంటర్ పాయింట్‌గా చేసుకోవాలని ప్రతిపాదించారు. ఇప్పటికే నిర్మల్‌లో అనుకూలమైన రవాణా సౌకర్యంతో పాటు లాడ్జిలు, ఇతర హోటళ్లు పెద్దసంఖ్యలో ఉన్నాయి. దీనికి తోడుగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో హరిత రిసార్ట్‌ను కూడా నిర్మించే ప్రతిపాదనను చేపట్టారు. దాదాపు పది కోట్ల రూపాయలతో ఇక్కడి ఐబీలో హరితరిసార్ట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే ఎప్పటికప్పుడు నిధులు విడుదల కాకపోవడంతో ప్రస్తుతం రిసార్ట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మల్‌లో హరిత రిసార్ట్ నిర్మాణం జరిగినట్లయితే పర్యాటకులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు.

కొత్త సర్కార్ పైనే ఆశలు

కాగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతిపాదిత కారిడార్‌పై తిరిగి ఆశలు చిగురిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టూరిజం రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఇటువైపు యాత్రికుల సంఖ్య తగ్గిపోవడమే కాకుండా ఆదాయం కూడా సన్నగిల్లింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలోని టూరిజం రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు గతంలో రూపొందించిన కారిడార్ ప్రతిపాదనలకు మోక్షం కల్పించాలని కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్


దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పని చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబసభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తిచేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారివారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడలు అవసరం..

నిర్మల్ టౌన్ : నిర్మల్ కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్‌టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సీపీవో జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలి : ఎస్పీ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం అని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల అన్నారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే ఫిర్యాదుదారుల ఎదుటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌ల అధికారులకు ఫోన్‌ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ.... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజాసమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారుడికి పోలీసుశాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల అన్నారు. రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి, సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల పట్టణ హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు వారికున్న అభ్యర్థనలను, సమస్యలను శోభాయాత్ర రోజు తీసుకోవాల్సిన ఏర్పాట్ల గురించి ఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పండగ మొదలుకొని, నిమజ్జనం వరకు చాలా క్రమబద్ధంగా, శాస్త్రోక్తంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలన్నారు. పోలీసులు, నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే పోలీసు విభాగం అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతుందని తెలిపారు. ఎటువంటి మతపరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. సమావేశంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కమీషన్ విడుదల చేయాలని రేషన్‌డీలర్ల వినతి


తహసీల్దార్ సరితకు వినతిపత్రం డీలర్లు


ఖానాపూర్‌లో ...


దిలావర్‌పూర్‌లో...

లక్ష్మణచాంద, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మూడునెలలుగా రావాల్సిన కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని మండల రేషన్‌డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కూనపోశెట్టి, రేషన్‌డీలర్లు ఒడ్నాల రాజేశ్వర్, జి.రాజేందర్, మోహన్, మల్లేష్, శ్రీను, లింగన్న, సాయిలున్నారు.

ఖానాపూర్ : పెండింగ్‌లో ఉన్న రేషన్‌డీలర్ల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం ఖానాపూర్ మండల అధ్యక్షులు మడిపెల్లి సురేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం ఖానాపూర్ మండల గౌరవ అధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు, నాయకులు బి. శ్రీనివాస్, మహేష్, నర్సయ్యఉన్నారు.

దిలావర్‌పూర్ : తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు పి. మధు, ప్రభాకర్, సాగర్, సురేష్, రాజేశ్వర్, భోజన్న, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ : రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ బత్తుల విశ్వంబర్‌కు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారులకు నివేదిక అందించి త్వరగా సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

భైంసా : భైంసా పట్టణ రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌కు వినతి పత్రం అందచేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భైంసా పట్టణ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు ఆకుల గోపాల్, కుంట రాజేశ్వర్‌లు మాట్లాడారు.

తానూర్: ఐదునెలలుగా రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ను వెంటనే విడుదల చేయాలని తానూర్ మండల రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజజేశారు. కార్యక్రమంలో మండల డీలర్లు సాహెబ్‌రావు, మహేష్, తదితరులున్నారు.

కుంటాల : రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కమీషన్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని సంఘం సభ్యులు రవి, గోవర్ధన్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీలర్లు చరణ్, వెంకట్ రావు, పాషా, హైమద్, వినోద్, తదితరులు ఉన్నారు.

ముథోల్ : తహసీల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో లోలం భూమన్న, అశోక్, భోజారాం, గంగారెడ్డి, హైమద్, సర్దార్ ఖాన్‌లున్నారు.

మామడ : ఐదు నెలల పాటు రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలని జిల్లా రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి మౌలానా అన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు.

కుభీర్ : మండల డీలర్లు తహసీల్దార్ శివరాజ్‌కు వినతి పత్రాన్ని అందించారు. డీలర్లు ఇస్మాయిల్, శ్రీనివాస్, కలిమోద్దిన్ మాట్లాడారు.

కడెం : రేషన్ షాప్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కే. రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి కే. రాజమణి, లక్ష్మీ నర్సయ్య, మండలంలోని రేషన్ షాప్ డీలర్లు తహసీల్దార్ రొడ్డ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు.

బాధిత కుటుంబాలకు బాసటగా సీఎం సహాయ నిధి

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్

భైంసా, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం ఖర్చులు భరించి చికిత్సలు నిర్వహించుకున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి బాసటగా నిలుస్తోందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పేర్కొన్నారు. సోమవారం భైంసాలోని క్యాంపు కార్యాలయములో 103 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.23.63 లక్షల ఆర్థిక సాయపు చెక్కులను అందచేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇందులో బీజేపీ భైంసా పట్టణ, మండల, తానూర్, ముథోల్ మండలాల పార్టీ అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతన్న ఉన్నారు.

ఘనంగా అన్నాభావు సాఠె జయంతి

ముథోల్ : మండల కేంద్రంలోని సరస్వతి నగర్‌లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. అన్నాభావు సాఠె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, ఆత్మస్వరూప్, రాంచందర్, శ్యామ్‌రావు, సాయిచంద్ పాల్గొన్నారు.


అన్నాభావు సాఠె జయంతిలో పాల్గొన్న ముథోల్ ఎమ్మెల్యే

ఆర్జీయూకేటీలో ఎలక్ట్రిక్ వాహనాలపై వర్క్‌షాప్


వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఆధ్యాపకులు

బాసర, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్జీయూకేటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఎలక్ట్రిక్ వాహనాలపై హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ సోమవారం విజయవంతంగా ముగి సింది. ఈ వర్క్‌షాప్‌ను భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనే నేషనల్ మిషన్ ఆన్ పవర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీసీ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు పయానిస్తున్న ఈ సమయంలో, ఆర్జీయూకేటీ వంటి విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, ప్రయోజనాత్మక అనుభవం అందించడం అత్యంత అవసరమన్నారు కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, పరిశ్రమల నుంచి వచ్చిన విద్యార్థులు, పరిశోధకులు ఆధ్యాపకులు సహా మొత్తం 75 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, ముత్యం, హెచ్‌వోడీ డాక్టర్ బావుసింగ్, అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చొక్కాల రాజేందర్‌కు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు

సోన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని న్యూ బొప్పారం గ్రామానికి చెందిన తెలుగు అధ్యాపకులు చొక్కాల రాజేందర్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును స్వీకరించారు. శ్రీ వేదాస్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ప్రధానం చేసిన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘ భవనంలో విశిష్ట అతిథులు జస్టిస్ చంద్రకుమార్, బహ్మశ్రీ మోత్కూరి వీరబ్రహ్మయ్య, శ్రీ వేదాస్ రాష్ట్ర అధ్యక్షులు సింగోజి సంతోష్ కుమార్‌ల చేతుల మీదుగా అవార్డును సన్మాన పత్రంతో పాటు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలి : ఎమ్మెల్యే

ఉట్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభ్యర్థులను గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎన్నికల ప్రచారానికి వాడుకున్నట్లు అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు వస్తాయని సంకేతం ఇచ్చారు. కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు 2500 ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో గారడి మాటలు చెప్పే వారికి ఓట్లు వేయవద్దని చెప్పకనే ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

హామీలు అమలు చేయాలని బీజేపీ ఆందోళన

ఉట్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించిన బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు గులావత్ శ్రీరాం నాయక్, జాదవ్ సుమన్ బాయి, ఉట్నూర్ మండల పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ లు మాట్లాడారు. కార్యక్రమంలో కొండేరి రమేష్, మాజీ ఎంపీపీ దన్ లాల్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దావులే బాలాజీ,బానోత్ జగన్,మాజీ ఎంపీటీసీ కందుకూరి రమేష్, కాలువ రవి, సాడిగె రాజేశ్వర్, బొడ్డు కిరణ్, సీపతి లింగాగౌడ్, నాగభూషణం పాల్గొన్నారు.

బోథ్ : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులు ప్రజలను మోసగించే విధంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మరిచిపోయారని బీజేపీ నాయకులు విమర్శించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మాజీ సభ్యులు సీపీ రమణ, పార్టీ కన్వీనర్ బోరి రవీందర్‌ను మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుకారం, ఈదాపు రెడ్డి, భోజన జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్(సిరికొండ): గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరుహామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ తుకారాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమోల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి, అదిగో, ఇదిగో అంటూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ కన్వీనర్ బాబారావ్ పటేల్, మాజీ ఎంపీపీ పెందూరు అమృత్ రావ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మాణిక్ రావు., బీజేవైఎం అధ్యక్షులు నాందేవ్, మాజీ ఎంపిటిసి మారుతి, పెంట గంగాధర్, భగవాన్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే బాలాజీ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ డిమాండ్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కోవా రాజేశ్వర్, బీజేపీ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపిక్ సింగ్ శేకవత్, ఖానాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ ఆరేల్లి రాజలింగం, నాగోబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మెస్రం తుకారం పాల్గొన్నారు.

బజార్హత్నూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ వెంకన్నలు అన్నారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలో సోమవారం బీజేపీ కార్యవర్గం సభ్యులతో కలిసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శివాజీ విగ్రహం దగ్గరి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తహసీల్దార్ శ్యాం సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవల్ సింగ్, నాగోరావ్, కొత్త శంకర్, గజానంద్, చట్ల ఉత్తం, ప్రకాష్, సుకుదేవ్, నానం రమణ, సూది నందు ఉన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం

● వ్యవసాయ భూమిలో 95 గంజాయి మొక్కలు స్వాధీనం
● ఎస్పీ అఖిల్ మహాజన్


పంట చేనులో పండిస్తున్న గంజాయి

ఆదిలాబాద్(నార్నూర్), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): సుంగాపూర్ గ్రామానికి చెందిన కొడప దేవురావు అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా పండిస్తున్న 95 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని అతనిపై నార్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పోలీసుముఖ్య కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు విధులను నిర్వర్తిస్తుందని, గంజాయిని జిల్లాలో రూపుమాపడానికి అనుక్షణం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంటారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి జిల్లాలో లభ్యమవ్వకుండా పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లభ్యమైన 95 గంజాయి మొక్కల విలువ బహిరంగ మార్కెట్‌లో ఒక మొక్క పదివేల చొప్పున మొత్తం 9.5 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. వాటి బరువు 12.4 కిలోలుగా ఉంటుంది. గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్న ట్లు గంజాయిపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో గంజాయి లేకుండా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నార్నూర్ సీఐ పి.ప్రభాకర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి.చంద్రశేఖర్ , నార్నూర్ ఎస్సై కె.అఖిల్, సీసీఎస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'బాబా ధ్యాన మందిరం సందర్శించండి'

ఉట్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని జైనూర్ మండలం పాట్నాపూర్‌లో ఉన్న పులాజి బాబా ధ్యాన మందిరాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఈనెల 30న సద్గురు పరమహంస పులజి బాబా జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న జయంతి ఉత్సవాల పోస్టర్లను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఏపీఓ పీవీటీజీ డాక్టర్ మెస్రం మనోహర్, జిల్లా పరిషత్ సీఈవో జితేందర్ రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పులాజి బాబా సంస్థాన్ అధ్యక్షులు ఇంగ్లీ కేశవ్, మోకాదే ఉత్తమ్ పాల్గొన్నారు.

ఖోఖో ప్రో లీగ్ పోటీలకు ఎంపిక

ఉట్నూర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం చిన్నగూడకు చెందిన మడావి ప్రశాంత్ అల్టిమేట్ ప్రో ఖోఖో లీగ్ పోటీలకు ఎంపికయ్యాడని గిరిజన సంక్షేమ జిల్లా క్రీడల అధికారి కో రెడ్డి పార్థసారథి తెలిపారు. లీగ్ పోటీలకు ఎంపికైన తొలి ఉమ్మడి జిల్లా ఖోఖో క్రీడాకారుడిగా ఎంపికయ్యాడన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలలో అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కోచ్‌లు శివకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు. కాగా ప్రో్కలింగ్ ఖోఖో పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఈశ్వర్, శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దయానంద్ రెడ్డి, కృష్ణ, భోజన్న హర్షం వ్యక్తం చేశారు.

భారీ వర్షాలతో నష్టపోయిన పేదలను ఆదుకోవాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలతో ఇండ్లలోకి నీరు చొరబడి నష్టం వాటిల్లిన పిప్పల్ కోటి గ్రామ పేదలతో కలిసి సీపీఎం పార్టీ నేతలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వరదలతో నష్టపోయిన పేదల ఇండ్లను అధికారులు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి... వారికి అండగా నిలబడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ... వరదలతో నష్టపోయిన పేదల్లో కొంతమందికే 10 కేజీల చొప్పున బియ్యం చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, తక్షణ సహాయం కింద రూ. 25,000 పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .మంజుల, గ్రామ శాఖ కార్యదర్శి ధోనిపెల్లి స్వామి, హరిఫా బేగం, పిప్పల్‌కోటి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఆశల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలని నేతలు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అక్కడికి చేరుకొని నిరసనకారులను సముదాయించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, నాయకులు రేసు సురేందర్, ఆశా యూనియన్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు నైతం శోభ, సుజాత కోశాధికారి సవిత పాల్గొన్నారు.

వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

భీంపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల భారీ వర్షాలు వరదలకు భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో 26 ఇండ్లలో నీరు వచ్చి తీవ్రంగా నష్టపోయామని సరకులు సామగ్రి కొట్టుక పోయిందని బాధితులు సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు సీపీఎం నాయకులతో కలిసి ధర్నా చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యుడు మంజుల, దోనిపెల్లి స్వామి, కొలిపాక అశోక్, సత్‌గరి అనిల్, బహనే రాజు, రింగని సురేఖ, వైశాలి, సుజాత, రాధ ఉన్నారు.

గజేందర్‌ను కలిసిన బోథ్ ప్రాంత రైతులు

నేరడిగొండ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌ని బోథ్ మండల రైతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బోథ్ ప్రాంత రైతులు, బోథ్ పాక్స్ డైరెక్టర్ చాట్ల ఉమేష్, బోథ్ ఎఎంసి డైరెక్టర్ అబ్రర్, బోథ్ ఆత్మ డైరెక్టర్ రహీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణమాసం పూజలు

బోథ్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని చేపట్టిన పూజా కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా 30 రోజులపాటు అఖండ దీపం వెలిగించి కలషపూజను చేశారు. అంతేగాక నిత్య అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమాలు చేపట్టారు.

రేషన్ డీలర్ల.. పరేషాన్

(5వ పేజీ తరువాయి...)

విక్రయిస్తే వచ్చే ఆదాయంతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని చెబుతున్నారు. లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీలో ఫ్రీ అన్‌లోడింగ్

పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యాన్ని అక్కడి ప్రభుత్వం ఫ్రీగా అన్ లోడింగ్ చేయిస్తుందని రేషన్ డీలర్‌లు పేర్కొంటున్నారు. తెలంగాణలో మాత్రం క్వింటాలుకు రూ.పది చెల్లించి అన్‌లోడింగ్ చేయించుకునే పరిస్థితి ఉందుంటున్నారు. అలాగే గతంలో మాదిరిగా కమీషన్ డబ్బులను నేరుగా అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. క్వింటాలుకు రూ.140 నుంచి రూ.300 వరకు కమీషన్‌ను పెంచి గౌరవ వేతనంగా రూ.5వేలు ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెండేళ్ల గడుస్తున్న రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఊసేత్తడమే లేదని మండిపడుతున్నారు.

రేషన్ డీలర్ల ధర్నా

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలన్న డిమాండ్ తో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసన నినాదాలు చేస్తూ హోరెత్తించారు. రేషన్ డీలర్లకు గౌరవవేతనంతో పాటు క్వింటాలుకు రూ.300 ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వెంటనే నెరవేర్చాలని సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరి తెలంగాణలో కూడా దిగుమతికి అయ్యే గోదాంలో ఖర్చును ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు.

వన్యప్రాణులను వేటాడిన ఇద్దరి అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : నాలుగు నెమళ్లు, ఒక జింకను వేటాడి హతమార్చిన కేసులో ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం గిమ్మలో ఇద్దరిని అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు. గిమ్మకు చెందిన రాథోడ్ సందీప్, జైనథ్‌కు చెందిన సంజీవ్, మహారాష్ట్రకు చెందిన నీలేశ్, రోషన్‌తో కలిసి మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో వాటిని చంపి భోరజ్‌లో విక్రయిస్తున్నట్లు ఎఫ్‌డీఓ చిన్న విశ్వనాథ్ భూషరడ్డి తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నీలేశ్, రోషన్‌లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారిని సైతం త్వరలో పట్టుకుంటామని తెలిపారు. వీరిపై అనిమల్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా ప్రజలు సైతం ఇలాంటి సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు.

ఓటరు జాబితా మార్చారని ఫిర్యాదు

ఇచ్చోడ, ఆగస్టు, 25 (ఆంధ్రజ్యోతి) : అడేగామ(బీ) గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కదం వనిత, ఆమె భర్త కదం సుభాష్‌ల పేర్లను మరో గ్రామ పంచాయతని మార్చారని అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన ప్రకారం.. నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి అడేగావ(బీ) గ్రామపంచాయతీ 140 నుంచి ఓటరు గుర్తింపును తొలగించి ఇచ్చోడ గ్రామపంచాయితీ 137లోకి మార్చారు. 2023 నవంబర్ 20వ తేదీన సిరిసిల్లకు చెందిన ఓ వ్యక్తి అక్కడ స్థానిక ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకోగా.. 2023 డిసెంబర్ 30వ తేదీన అతనికి ధ్రువపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా అదే దరఖాస్తు నంబరుపై సుభాష్ పేరు మీద ఇచ్చోడలో నివాసం ఉంటున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ పేరు ఫోర్జరీ చేసి సృష్టించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఇప్పలపల్లి శ్రీకాంత్ పేరుతో వచ్చిన ధ్రువీకరణ పత్రం నంబరుతో కదం వనిత పేరు మీదు నకిలీ నివాస ధ్రువపత్రం సృష్టించారు. దీంతో ఫారమ్ 8 దరఖాస్తూ చేసి అడేగామ(బీ) నుంచి ఇచ్చోడ పంచాయతీకి మార్చారు. ఈనెల 18వ తేదీన బాధితులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. నకిలీ పత్రాలతో గుర్తింపులను మార్చిన విషయం తెలుసుకున్న బాధితులు ఈనెల 21 వ తేదీన తహసీల్దార్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్, సెంట్రల ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలని బీజేపీ నిరసన


సోన్‌లో తహసీల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న బీజేపీ నాయకులు


పెంబిలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న రితేష్ రాథోడ్


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

సోన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మారగంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 21 నెలలు అవుతున్నా ఆసరా పింఛన్లు రూ.4,000, వికలాంగులకు రూ. 6,000, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని , లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు.. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మామిడాల సంతోష్, సుంచు సవీన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్యపల్లి నరేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, గంగయ్య, నాయకులున్నారు.

పెంబి: కడెంవాగు, దొత్తివాగు ఉధృతికి నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం అందించాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పెంబి మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్, నాయకులు నాగరాజు, లావుడ్యా నగేష్, మాజీ సర్పంచ్ జాదవ్ సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పుప్పాల రవి, చింతకింది రాజేందర్, ఫాక్స్ డైరెక్టర్ నర్ర కృష్ణారెడ్డి, మహేందర్, మాజీ ఎంపీటీసీ రాంసింగ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : భారీవర్షాలు, గోదావరి, ఇతర నదులు, వాగుల వరదల వలన పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్ సరితకు మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, మంతెన చందు, అడిచెర్ల రవి కుమార్, కమల్‌కోట వెంకట్ రెడ్డి, బన్నెబోయిన పోశెట్టి, పడిగెల సురేష్, జీవన్ రెడ్డి, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, రవీందర్ గౌడ్‌లున్నారు.

ఖానాపూర్ : ఖానాపూర్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఖానాపూర్ మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, నాయకులు తదితరులున్నారు.

దిలావర్‌పూర్ : బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి సర్కార్ హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలకు నిరసనగా సోమవారం దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా నిర్వహించింది. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అయిండ్ల నర్సారెడ్డి, సీనియర్ నాయకులు డి. ముత్యం రెడ్డి, శైలేశ్వర్, మంద మల్లేష్, గట్టు స్వామి, భోజారాం పటేల్, పి. గంగారెడ్డి, సాయినాథ్, నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ : మండల కేంద్రంలో సోమవారం బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పానుగంటి రాజు, నాయకులు లక్ష్మణ్, వెంకటరమణ, మలేష్, హనుమా గౌడ్ పాల్గొన్నారు.

కుంటాల : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు పలు రకాల హామీలనిచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పసుల నవీన్ అన్నారు. తహసీల్దార్ కమల్ సింగ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ దిగంబర్ పటేల్, బోగ గోవర్ధన్, సాయన్న ఉన్నారు.

కుభీర్ : అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శివరాజ్‌కు అందించారు. పార్టీ మండల కన్వీనర్ ఏశాల దత్తాత్రి మాట్లాడుతూ రూ. 20వేల పరిహారం రైతులకు అందించాలని అన్నారు.

భైంసా : భైంసా పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎనుపోతుల మల్లేశ్, ప్రతినిధి బండారి దిలీప్‌లతో కూడిన పార్టీ శ్రేణుల బృందం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా భైంసా డివిజన్ బీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ అధిక వర్షాలతో పంటలు దెబ్బతినడం మూలంగా రైతన్నలు కోలుకోలేని రీతిలో నష్టపోయారని అవేదన వ్యక్తం చేశారు.

నర్సాపూర్(జి) : నర్సాపూర్ మండల శాఖ తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించింది. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రభారి మంద మల్లేష్, జిల్లా కార్యదర్శి రాజేందర్, కౌన్సిల్ మెంబర్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

ముథోల్ : ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ తెలంగ్ రావుకు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

సారంగాపూర్ , ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బీరవెల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కేంద్రం ప్రత్యక్ష పన్నుల విభాగం మెంబర్ లక్కడి రాజాశేఖర్‌రెడ్డి ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి ఈ ల్యాప్‌టాప్‌లను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కరుణసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

ఖానాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో గల నిరుపేద కుటుం బానికి మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం నిత్యావసర సరుకులను అందజేశారు. కాలనీకి చెందిన కిషోర్‌సింగ్ అనే వ్యక్తి ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు సోమవారం వారి నివాసానికి వెళ్లిన చిన్నం సత్యం నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కేఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, కళాశాల స్టాఫ్ సిబ్బంది కమల్‌రాజ్, పోశెట్టి, కాలనీవాసులు ఆనంద్, తదితరులున్నారు.

మామడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

మామడ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మామడ మండలం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులుగా చంద్రశేఖర్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా తిరుపతిరెడ్డి, కోశాధికారిగా కే. సుభాష్, ప్రధాన కార్యదర్శిగా దేవోళ్ల మధుకర్, సలహాదారులుగా షేక్ జాకీర్, సభ్యులుగా నల్ల ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ప్రశాంత్, నీలి గోపి కుమార్, అనిల్‌లను ఎన్నుకున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కుభీర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బెల్‌గామ్ గ్రామానికి చెందిన ఉమ్రే నాందేవ్(48) అనే వ్యక్తి పాము కాటు వేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత నెల 26వ తేదిన రాత్రి 11గంటలకు తన ఇంటి ముందు నాందెవ్‌కు పాము కాటు వేయగా భైంసా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగయిన చికిత్స కోసం నిజామాబాద్‌కు, అక్కడి నుండి ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లుగా తెలిపారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

నిర్మల్ రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రూరల్ సీఐ కృష్ణ అన్నారు. మండలంలోని తల్వేద, లంగ్డాపూర్, వెంగ్వాపేట్ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో వెంగ్వాపేట్‌లో సోమవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ... ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు మొదట ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొని పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం వాడరాదని, నిమజ్జనం వేళ డీజేల వినియోగాన్ని నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లింబాద్రి, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయకులే శ్రేయస్కరం

కుభీర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పల్సి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలని ప్రతిష్ఠించాలని ప్రధానోపాధ్యాయులు దొంతుల సురేష్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడుల లింగన్న సమక్షంలో విద్యార్థులు మట్టి వినాయకుడి ప్రతిమలు తయారు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, మధుసూదన్, ఎల్లన్న, సంజీవ్, సీఆర్‌పీ బాలేరావు గంగాధర్ పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల కోసం జర్నలిస్టుల నిరసన



రూరల్ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న జర్నలిస్టులు

నిర్మల్ రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లాలోని మొత్తం 18 మండలాల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించి, తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య మాట్లాడుతూ.. సమాజంలో ప్రజల సమస్యలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలు శ్రమిస్తూ ప్రజాసేవలో ఉన్నప్పటికీ, తమ ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం సహకారం అందకపోవడం వల్ల తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ డి. యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్దా మనోజ్, సభ్యులు డీఎస్ మధు, శివ రామకృష్ణ, వరప్రసాద్, లింగేశ్వర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

● ముథోల్ సీఐ మల్లేష్

ముథోల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు జరుపుకోవాలని ముథో ల్ సీఐ మల్లేష్ అన్నారు. ముథోల్ పోలీస్ స్టేష న్ ఆవరణలో సోమవారం నిర్వహించిన మం డల శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్కిల్ పరిధిలో ఐదు, ఏడు, తొమ్మిది రోజులకు నిర్వహించే నిమజ్జన శోభా యాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచిం చారు. పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. గణేష్ మండపాల వారు ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలన్నారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు లోబడి అనుమతి ఉంటుందన్నారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య మీ దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై బిట్ల పెర్సిస్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేష్, మాజీ ఎంపీపీ ఎజాజుద్దీన్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, అధ్యక్షుడు విఠల్, మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, నాయకులు పతంగి కిషన్, పోతన్న యాదవ్, ఖలీద్ పటేల్, ఆయా మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



కార్డెన్ సెర్చ్‌లో పట్టుకున్న వాహనాలు

ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత

▸ సీఐ కృష్ణ

సారంగాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): చట్ట వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ కృష్ణ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని దని గ్రామములో జిల్లా ఎస్పీ, జానకీ షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలోని వీధులలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ధ్రువ పత్రాలు లేని 84 ద్విచక్రవాహనాలను, 2 త్రిచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడారు. నేరాల నిర్మూలన కోసమే కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించినట్లుగా తెలిపారు. కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



టెంబుర్ని గ్రామంలో కుటుంబ సభ్యులకు అందజేస్తున్న నగదు

నర్సాపూర్(జి), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): టెంబుర్ని గ్రామానికి చెందిన కమ్మరి కొసారి గంగయ్య ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో గ్రామస్థులు, ఉద్యోగస్తులు, మిత్రులు ఒక్కటయ్యారు. ఎవరి పేర్లు ప్రస్తావించకుండా అందరు తమకు తోచినంత సహాయం అందించారు. వారందరూ కలిసి రూ.61,500లు విరాళంగా సేకరించారు. ఈ మొత్తాన్ని గ్రామ పెద్దలు, స్నేహితులు గంగయ్య కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పారు.



తర్లపాడ్‌లో అడవి పందుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంట



అడవి పందులు ధ్వంసం చేసిన మొక్కజొన్న పంటను చూపుతున్న రైతు అల్మియా



తర్లపాడ్‌లో అడవి పందులు ధ్వంసం చేసిన మొక్కజొన్న పంటను చూపుతున్న రైతు పోలంపల్లి రాజేశ్వర్

అన్నదాతను

హడలెత్తిస్తున్న అడవి పందులు

- కొద్ది రోజులుగా ఖానాపూర్ ప్రాంతంలో వరుసగా పంట చేన్లపై దాడులు
- మొక్కజొన్న, పత్తి, పసుపు పంటలకు తీవ్ర నష్టం
- కవ్వాల్ అభయారణ్యాన్ని ఆనుకుని ఉన్న నాలుగు మండలాల్లో అన్నదాతల అవస్థలు
- మొన్న సుర్జాపూర్‌లో తాజాగా తర్లపాడ్‌లో అడవి పందుల బీభత్సం
- నష్ట పరిహారం అందించాలని రైతన్నల వేడుకోలు
- పట్టించుకోని అటవీ శాఖ అధికారులు

ఖానాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఆరు గాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో అడవి పందులు అన్నదాతను హడలెత్తిస్తున్నాయి. ఖానాపూర్ ప్రాంతంలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ ప్రాంతాలలో ప్రధానంగా సాగు చేసే పంటల్లో ఒకటైన మొక్కజొన్న పంటపై అడవి పందులు దాడి చేసి ఆ పంట చేన్లలో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఆదివారం తెల్లవారు జామున ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్‌లో రైతు అల్మియాకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఎకరం మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అడవి పందులు తాజాగా తర్లపాడ్‌లో బీభత్సం సృష్టించాయి. తర్లపాడ్ గ్రామానికి చెందిన రైతు పోలంపల్లి రాజేశ్వర్ తన వ్యవసాయ క్షేత్రంలో ఎకరం మొక్కజొన్న పంట వేశాడు. కాగా సోమవారం తెల్లవారు జామున అడవి పందులు రాజేశ్వర్ పంట చేనుపై మందలుగా దాడి చేశాయి. ఎకరం మొక్కజొన్న పంటలో సుమారు 15 గుంటలకు పైగా పంటలను అడవి పందులు ధ్వంసం చేశాయి. దీంతో చేతికి అందిన పంట అడవి పందుల దాడికి ఎందుకు కాకుండా పోయిందని రైతు రాజేశ్వర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇలా వారం రోజులుగా ఖానాపూర్ ప్రాంతంలో పలుచోట్ల అడవి పందులు బీభత్సం సృష్టిస్తున్నాయి.

పట్టించుకోని అటవీ అధికారులు..

పంట చేన్లలో అడవి పందులు బీభత్సం సృష్టిస్తున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కవ్వాల్ అభయారణ్యాన్ని ఆనుకుని ఉన్న ఖానాపూర్ అడవుల్లో వన్యప్రాణులు విరివిగా సంచరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లో ఏ పంటలు వేసుకున్న అడవులను ఆనుకొని ఉండే వ్యవసాయ క్షేత్రాలలో ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట వేసిందే మొదలు చేతికందే వరకు వన్యప్రాణుల నుంచి పంటను రక్షించుకునేందుకు రైతన్న చేయని ప్రయత్నం లేదని చెబుతున్నారు. ఏ ప్రయత్నం చేసినా కొద్ది రోజులపాటు మాత్రమే పంట చేనులోకి వచ్చేందుకు జంకుతున్న వన్యప్రాణులు ఆ తర్వాత యథావిధిగా పంట చేన్లపై దాడులు చేస్తున్నాయంటున్నారు. అందులో అడవి పందులు అయితే ఊరిని ఆనుకొని ఉన్న వ్యవసాయ క్షేత్రాలను సైతం వదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ అడవి పందులను పంట చేన్లలోకి రాకుండా అటవీ శాఖ నుంచి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం నుంచి బడ్జెట్ మంజూరు చేయించి అడి పందులను పంట చేనులోకి రాకుండా తరిమేందుకు ప్రత్యేక బృందాన్ని అటవీ శాఖలో ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఇలా దరఖాస్తు చేసుకుంటే పరిహారం పొందొచ్చు..

అడవి పందులు గాని ఇతర వన్యప్రాణులు గాని పంట చేన్లపై దాడి చేసి పంటలకు నష్టం కలిగించినప్పుడు మొదటగా సంబంధిత రైతు అటవీ శాఖ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేయాలి. రైతు పేరు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ జరిగిన పంట నష్టం తాలూకు ఫోటోలతో అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అధికారులు చెబుతున్నారు. డీఎఫ్‌వో కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఆ నివేదిక వెళ్తుంది. అక్కడి నుంచి సంబంధిత రైతు ఇలా ఒక క్రమ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటే జరిగిన పంట నష్టానికి అటవీ శాఖ నుంచి నష్టపరిహారం పొందవచ్చని అధికారులు చెబుతున్నారు.

చేతికందిన పంట చేజారిపోయింది..

- పోలంపల్లి రాజేశ్వర్, రైతు, తర్లపాడ్



తర్లపాడ్ గ్రామంలో ఎకరం మొక్కజొన్న పంట వేశాను. ఆ మొక్కజొన్న పంటను చీడ పీడల నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాను. సోమవారం తెల్లవారు జామున అడవి పందులు పంటపై దాడి చేసి 20 గుంటల వరకు పంటలు నాశనం చేశాయి. దీంతో చేతికి అందిందనుకున్న పంట చేజారిపోయింది. అటవీ శాఖ అధికారులు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.

ఎకరం పంటను పాడు చేశాయి..

- అల్మియా, రైతు, సుర్జాపూర్



నా వ్యవసాయ క్షేత్రం లో వేసుకున్న మొక్కజొన్న పంటలో ఎకరం పంటను అడవి పందులు పాడు చేశాయి. మొక్కజొన్నతో పాటు కొంత పత్తి, పసుపు పంటను కూడా అడవి పందులు ధ్వంసం చేశాయి. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.

నష్టపోయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- కిరణ్ కుమార్, ఎఫ్ఆర్‌వో, ఖానాపూర్



అడవి పందులు గాని, ఇతర వన్యప్రాణులు గాని పంటలకు నష్టం చేస్తే సంబంధిత రైతు అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. దీంతో క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నష్టపోయిన పంటను పరిశీలించి సంబంధిత రైతుకు నష్టపరిహారం అందేలా ఉన్నతాధికారులకు నివేదికను పంపుతాం. అడవి పందుల బెడద ఎక్కువగా ఉన్న గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేయిస్తే వాటిని తరిమేందుకు చేపట్టాల్సిన చర్యలు తీసుకుంటాం.



మాట్లాడుతున్న వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణ

పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

● ఆర్‌జేడీ సత్యనారాయణ

కడెం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ కె.సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కే.సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తరగతి గదులు, రికార్డులు ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఆర్‌వో ప్లాంట్ తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత విషయమై జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్‌ఎం ఎం. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన వారికి టీ యాప్, టీ లైసెన్స్ మంజూరు చేయాలి

● మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు

నిర్మల్ రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బినామీ, చనిపోయిన వారి టి యాప్ టి రద్దు చేసి అర్హులైన వారికి టి యాప్ టి లైసెన్స్‌లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం ఇచ్చినట్లు మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల దినేష్ గౌడ్, నరేష్ గౌడ్, సిద్ధార్థ బహుజన్ గౌడ్, దివాకర్ గౌడ్ పాల్గొన్నారు.

కోరిన కోరికలు తీర్చే భోసి కర్ర వినాయకుడు

- భోసి గ్రామంలో మరో కానిపాక వరసిద్ధి వినాయకుడు
- 62ఏళ్లుగా కర్ర వినాయకునికి పూజలు
- గ్రామంలో ఒకే కర్ర వినాయకుడు
- పర్యావరణ పరిరక్షకులుగా భోసి గ్రామ ప్రజలు
- రాష్ట్రంలోనే భోసి గ్రామం ప్రథమం

తానూర్, ఆగస్టు 25 : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో 62ఏళ్లుగా ఒకే కర్ర వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాటు చేసి ఐక్యతతో ఆధ్యాత్మికతతో మారు పేరుగా భోసి గ్రామ ప్రజలు నిలుస్తున్నారు. 11 రోజులు కర్ర వినాయకున్ని ప్రతిష్ఠించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని యువకులు 11 రోజులు స్వామి వారి మాలాధారణ చేసి నియమ నిష్ఠలతో స్వామి సన్నిదానంలో సేవకులుగా సేవలో నిమగ్నమవుతారు. కానిపాకంలోని వినాయకుడు శ్రీ వరసిద్ధిగా వినాయకుడి దర్శనం ఇస్తే.. గణేషుని నవరాత్రుల్లో భోసి గ్రామంలో కర్ర గణపతిని దర్శించుకుంటే కానిపాక వినాయకున్ని దర్శించుకున్నంత భాగ్యం కలుగుతుందని భక్తులు భావిస్తారు. ముడుపు కడితే ఏడాది తిరిగే సరికి తాము కోరిన కోర్కెలు తీరుతున్నాయని చెబుతున్నారు.

● **విగ్రహ ప్రతిష్ఠాపన ఇలా...**

నిర్మల్ పట్టణానికి చెందిన పాలకొండ గుండాజీ ఈ వినాయకున్ని కర్రతో తయారు చేశారు. ఎంతో నియమ నిష్టలతో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపణ చేయడంతో ఈ కర్ర వినాయకుడికి మహిమలు ఎక్కువ అని భక్తులు చెబుతున్నారు. భోసి గ్రామ పెద్దలు తేది 31-08-1963(భద్రపద శుద్ధ చతుర్థి) వినాయక చవితి రోజు నుండి ప్రతి సంత్సరం విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నారు. ఈ సంవత్సరంతో 62 సంవత్సారాలు కావస్తుంది. మహారాష్ట్రలోని పాలజ్, చిక్లీ కర్ర వినాయకుడు, భోసి గ్రామంలో ప్రతిష్ఠించే కర్ర వినాయకున్ని తయారు చేసిన వారు ఒక్కరే. భోసి కర్ర వినాయకున్ని అప్పటి పెద్దలు రూ. 51చెల్లించి తీసుకువచ్చారు. కర్ర వినాయకున్ని ప్రతిష్ఠించినప్పటి నుండి గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలోని యువకులు దాదాపు 200వరకు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. మరికొందరు న్యాయవాద వృత్తిలో, పోలీసు విభాగంలో, ఇండియన్ ఆర్మీలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అదే విధంగా గ్రామాభివృద్ధితో పాటు పాడి పంటలు చక్కగ పండుతున్నాయని చెబుతున్నారు.

● **11 రోజుల నవరాత్రి ఉత్సవాలు...**

గ్రామంలో ఒకే కర్ర గణపతి విగ్రహం ప్రతిష్ఠించిన నుండి ఉత్సవాల సమయంలో 11 రోజుల పాటు ఆలయంలో దత్తత్రేయ స్వామి నామస్మరణతో సప్తాహం కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతి రోజు బ్రహ్మ ముహుర్తాన స్వామి వారి కాకడ హారతి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ హారతి కార్యక్రమానికి తానూర్ మండల వాసులతో పాటు వివిధ దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి అభిషేకానికి పేర్లు నమోదు చేసుకున్న దంపతులకు స్వామి వారికి అభిషేక పూజలు చేసుకునే సౌకర్యం కల్పిస్తారు. మధ్యాహ్నం గీత ప్రవచనం, రాత్రి కీర్తనల ప్రవచనాలు, జాగరణలు, భజనల కార్యక్రమాలతో పాటు తానూర్, ముధోల్, భైంసా కుంటాల, లోకేశ్వరం, నిర్మల్, నిజామాబాద్ పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకిస్తారు.

● **గ్రామంలో ఒకే వినాయకుడు..**

పర్యావరణ పరిరక్షణ, గణపతి నవరాత్రులు వచ్చాయంటే గ్రామంలో, పట్టణాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్(పీవోపీ) బలపంతో తయారు చేసే విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. కాని ఎక్కడ లేని విధంగా భోసి గ్రామంలో మాత్రం గ్రామం మొత్తానికి ఒకే గణపతి ఉంటుంది. కర్ర వినాయకుడితో పాటు చిన్న విగ్రహం పెట్టి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు 62 సంవత్సరాలుగా గ్రామ ప్రజలు తమ వంతు కృషి చేస్తున్నారు. గ్రామంలో ఒకే గణపతి ప్రతిష్ఠించడం వలన గ్రామంలోని చిన్నా, పెద్ద తేడా లేకుండా, కులమత బేదం లేకుండా బాల గంగాధర్ తిలక్ చెప్పినట్లుగా గ్రామప్రజల్లో ఐఖ్యత, ఆప్యాయత, అనురాగాలు, ఆధ్యాత్మిక భావం, సోదర స్నేహం పెరుగుతుందని గ్రామ ప్రజలు నిరూపిస్తున్నారు.




భోసిలో కొలువుదీరిన వరసిద్ధి కర్ర వినాయకుడు

● **నిమజ్జనోత్సవం ఇలా..**

నిమజ్జనోత్సవంలో భాగంగా ఆఖరి రోజు స్వామి వారి లడ్డువేలం పాట నిర్వహిస్తారు. ఈ లడ్డూ వేలం పాటలో దాదాపు ప్రతి సంవత్సరం రూ. 30వేల నుండి రూ. 50వేల వరకు పలుకుతుంది. ఆ తర్వాత మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో స్వామి వారికి ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభయాత్ర నిర్వహిస్తారు. ఈ శోభయాత్ర 1963నుండి ఇప్పటి వరకు రథానికి ముందు గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు, కోలాటం గణేషుని భక్తి గీతాలను ఆలపిస్తారు. ఇప్పటి వరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ డీజే సిస్టం పెట్టలేదు. కర్ర వినాయకునితో పాటు నిమజ్జనం చేసేందుకు చిన్న గణపతి విగ్రహాన్ని పెడతారు. నిమజ్జనం రోజున కర్ర గణపతి విగ్రహంపై నీటిని చల్లి, చిన్న గణపతిని నిమజ్జనం చేస్తారు. ఆ తర్వాత మహాదేవుని మందిరంలో భద్రపరుస్తారు. తిరిగి మళ్లీ వచ్చే యేడు నవరాత్రుల ఉత్సవాలకు తీస్తారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతర సమయంలో కర్ర వినాయకున్ని తీయక పోవడం ఈ గ్రామ ప్రత్యేకత.

భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు..

ఉత్తం బాలేరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు



దూరపు ప్రాంతాల నుంచి మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్, వివిధ జిల్లాల నుంచి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రోజు గ్రామంలోని యువకులు కాని ప్రభుత్వ ఉద్యోగులు గ్రామంలోని ఇంటికో మనిషి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉండి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మంచి నీరు, పులిహోర, లడ్డూ ప్రసాదం, అన్నధాన కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తాం.

భారతదేశ సంస్కృతిని మర్చిపోవద్దు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్
- ముగిసిన శబరిమాత అఖండ జ్యోతి
- జనసంద్రంగా మారిన కజ్జర్ల




సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

తలమడుగు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): భారతదేశ సంస్కృతి సంప్రదాయం ఎంతో గొప్పదని ముస్లిం దేశంలోనూ రామాలయాలు నిర్మించి పూజలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు హిందు మార్గంలో నడుచుకోవాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కోరారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని నెలరోజులపాటు నిర్వహించిన శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ముగింపు కార్యక్రమానికి తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి జిల్లా నలుమూలల నుండి వేలాది మంది శబరి మాత భక్తులతో గ్రామం శబరిమాత నామస్మరణతో మారుమోగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు హిందువులపై ప్రశంశలు కురిపిస్తున్నారని, ముస్లిం దేశాలలో సైతం రామాలయాలు నిర్మించి పూజలు చేస్తున్నారన్నారు, వేల ఏళ్లగా మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సంస్కృతి మన హిందూ సంస్కృతి అని కొనియాడారు, శబరి మాత భక్తులు ఎలాంటి సమస్యలు ఉన్న తమ వద్దకు తీసుకురావాలని కోరారు. నియోజవర్గం ఎమ్మెల్యే శంకర్‌ది కాదని గుర్తుపడతాడో లేదని అనుకోవద్దని ఏలాంటి సమస్యలు ఉన్న తన వద్దకు తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన శబరి మాత పల్లకి యాత్ర శోభయమానంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ధనంజయ్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కిరణ్, మాజీ మున్సిపల్ కమిషనర్ దేవ రెడ్డి, స్వామి, కనపర్తి చంద్రకాంత్, మాజీ సర్పంచ్‌లు నారాయణరెడ్డి, మహేందర్ యాదవ్, అగ్గిమల్ల గంగన్న, నరేష్, వెంకట్ రెడ్డి, జై భరత్ రెడ్డి, శబరిమాత ఆశ్రమం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వాకిట్లో పంటల తివాచి..

బజార్హత్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పంటలతో కళకళలాడుతున్న పల్లెటూరి పచ్చని ప్రకృతి రమణీయతకు అందరూ ఫిదా అవ్వాల్సిందే. పల్లె వాకిట్లో ఎదుగుతున్న పంటలతో తివాచి పరచినట్లుగా కనిపిస్తున్న ఈ చిత్రం బజార్ హత్నూర్ మండలంలోని గోకొండ గ్రామ శివారులోనిది. పచ్చని చీరకు పంట సాల్లతో అంచు అద్దినట్టు కనిపిస్తున్న ఈ వ్యవసాయ క్షేత్రాలు ఆ గ్రామం గుట్ట పైనుండి చూడముచ్చటగా కనిపిస్తాయి. ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తూ మైమరిపిస్తున్నాయి.



బజార్హత్నూర్ మండలం గోకొండ గ్రామ శివారులో తివాచి పరిచినట్లుగా వ్యవసాయ క్షేత్రాలు

కొనసాగుతున్న పంట నష్ట సర్వే



తలమడుగు మండలంలో పంటలు నష్టపోయిన రైతు పొలాల్లో సర్వే చేపడుతున్న వ్యవసాయ అధికారులు



పంట పొలాలను పరిశీలించేందుకు వాగులు దాటుకుంటూ వెళుతున్న ఏఈవో స్ఫూర్తిరెడ్డి



పత్తి పంటను పరిశీలిస్తున్న రైతు

- రైతులందరూ సహకరించాలి
- మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి
- ఎకరానికి నష్ట పరిహారం రూ.25 వేలు ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి

తలమడుగు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వారం రోజులు కురిసిన భారీ వర్షాలకు మండలంలో వేలాది ఎకరాల పండుగ నష్టం వాటిల్లడంతో స్పందించిన ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సర్వే చేయాలని ఆదేశించడంతో గత మూడు రోజుల నుంచి మండల వ్యవసాయ అధికారితో పాటు ఈవోలు వర్షాలకు నష్టపోయిన పంటల పొలాల్లోకి స్వయంగా వెళ్లి పంట నష్ట సర్వేలను పరిశీలించి వివరాలు నమోదు కొన్ని పంట పొలాలు కొండపైన వాగులు వంకలు దాటి ఉండడంతో వ్యవసాయ విస్తరణ అధికారులు ఇబ్బందులు పడుతూ రైతుల సహకారంతో సర్వే చేపడుతున్నారు. ఇప్పటివరకు మండలంలో 50 శాతం సర్వే పూర్తయిందని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి తెలిపారు. మండలంలో దాదాపు 2500 ఎకరాల పంట నష్టం వాటినట్లు సమాచారం ఉందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని నష్టపోయిన రైతుల వివరాలను పరిశీలించిన నమోదు పొలాల్లోకి వచ్చేటప్పుడు రైతులు ఆధార్ కార్డు పట్టా పాస్‌బుక్ బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ తీసుకొని రావాలన్నారు. సర్వే చేసిన పంట వివరాలను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. కాగా భారీ వర్షాలతో ఎకరానికి రూ.50 నుంచి రూ.70 వేల వరకు పంట నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం కేవలం ఎకరానికి రూ.10వేల నష్ట పరిహారం అందించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అం దించి రైతుల ఆదుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. కాగా ఆదివాసి గిరిజన గ్రామాల రైతులను ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని ఎవరు పట్టించుకోవడంలేదని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8 । కనిష్ఠం 23.7
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
మంగళవారం 26 ఆగస్టు 2025

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నేరడిగొండ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ ఇమ్రాన్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో శాంతి భద్రతలను పాటిస్తూ యువకులు ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. మండపాల నిర్వాహకులు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఇందేలె తహసీల్దార్ కలీం, ఎంపీడీవో శేఖర్, విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, తదితరులు ఉన్నారు.



● జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన రేషన్ డీలర్లు

- ఐదు నెలలుగా అందని కమీషన్ బిల్లులు
- జిల్లాకు రావల్సింది రూ.3 కోట్లకు పైగా బకాయిలు
- కలెక్టర్ కార్యాలయం ముందు రేషన్ డీలర్ల ఆందోళన
- ఎన్నికల హామీలను నెరవేర్చాలంటూ డిమాండ్
- ప్రభుత్వం స్పందించకుంటే సేవలు నిలిపివేస్తామని హెచ్చరికలు
- జిల్లాలో 356 రేషన్ షాపులు.. 337 మంది డీలర్‌లు

రేషన్ డీలర్ల.. పరేషాన్

ఆదిలాబాద్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లకు కమీషన్ కష్టాలు తప్పడం లేదు. అసలే చాలీచాలని కమీషన్.. ఆపైగా నెలల తరబడి జాప్యం చేయడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. కమీషన్ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. తమకేమీ తెలియదుంటూ తప్పించుకుంటున్నార ని వాపోతున్నారు. అప్పులు చేసి మరీ రేషన్ బియ్యాన్ని సరఫరా చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెండింగ్ కమీషన్ బిల్లులను వెంటనే విడుదల చేయాలంటూ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. జిల్లాలో 356 రేషన్ షాపులు ఉన్నాయి. వీటి పరిధిలో 337 మంది డీలర్‌లు ఉన్నారు. ప్రతి నెలా సుమారుగా 4,480 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. అయితే సంబంధిత డీలర్లకు మాత్రం ప్రభుత్వం నెలనెలా కమీషన్ ఇవ్వడం లేదంటూ ఆరోపిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి డీలర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సేవలను నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



జిల్లా కేంద్రంలో రేషన్ షాపు వద్ద బారులు తీరిన లబ్ధిదారులు

క్వింటాల్‌కు రూ.140 కమీషన్

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఒక్కో క్వింటాల్ కు రూ.140 చొప్పున కమీషన్ చెల్లిస్తుంది. ప్రతినెలా 4,480 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం జిల్లాకు సరఫరా చేస్తుంది. దీంతో నెలకూ రూ.62 లక్షల 72,000 వేల కమీషన్‌ను డీలర్లకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఐదు నెలలకు గాను రూ.3 కోట్ల 13 లక్షల 60 వేల పెండింగ్ కమీషన్ బిల్లు బకాయిలు జిల్లాకు రావాల్సి ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే కమిషన్ నుంచే రేషన్ షాప్ అద్దె, కరెంటు బిల్లులు, హమాలీ కూలీల ఖర్చు, తూకం వేసే సిబ్బంది వేతనాలు, ఇతరత్రా ఖర్చులను చెల్లించాల్సి ఉంటుందని డీలర్‌లు చెబుతున్నారు. ఐదు నెలలుగా ప్రభుత్వం నయా పైసా చెల్లించక పోయిన సొంత ఖర్చులతోనే రేషన్ ను సరఫరా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. అయితే పలుమార్లు ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కమీషన్ డబ్బులను విడుదల చేయకపోవడంతోనే గత్యంతరం లేక ఆందోళన చేయాల్సి వస్తుందని రేషన్ డీలర్‌లు చెబుతున్నారు.

డీలర్లపై ఆర్థిక భారం

ఈ యేడు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల పాటు రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో రేషన్ డీలర్లపై మోయలేని భారం పడుతుంది. ఉదాహరణకు ఒక రేషన్ డీలర్ నెలకు వంద క్వింటాళ్ల బియ్యాన్ని సరఫరా చేస్తే ఆయనకు కమిషన్ రూపంలో రూ.14 వేలు వస్తుంది. ఇందులో నుంచి షాప్ అద్దె రూ.5వేలు, కరెంట్ బిల్లు రూ.500, క్వింటాలు బియ్యం అన్ లోడింగ్‌కు రూ.500, తూకం వేసే సిబ్బందికి రూ.6 వేల వేతనం చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే కమీషన్ తోనే రేషన్ సరఫరాతో పాటు డీలర్‌లు కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో కమీషన్ బిల్లులు చెల్లింపుల్లో ప్రభుత్వం జాప్యం చేయడంపై డీలర్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమీషన్‌తో పాటు ఖాళీ సంచులను

(తరువాయి 6వ పేజీలో....)

కమీషన్ ఇవ్వకుంటే సేవలను నిలిపివేస్తాం..

: వేణుగోపాల్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ ఇవ్వకుంటే సేవలను నిలిపివేస్తాం. ఐదు మాసాలుగా కమీషన్ కోసం ఎదురు చూస్తున్నాం. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. ఎలాంటి ఆధారం లేని రేషన్ డీలర్లపై ఆర్థిక భారం పడుతుంది. వెంటనే పెండింగ్ కమీషన్ బిల్లులను చెల్లించి రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

: వాజిద్ హైమద్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదిలాబాద్

రేషన్ డీలర్‌లు ఆందోళన చేసిన విషయం మా దృష్టికి రాలేదు. వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా రేషన్ డీలర్లకు కమీషన్ క్రమంతప్పకుండా వస్తుంది. ఇటీవల కొంత ఆలస్యమైన ప్రభుత్వ ఆదేశాలతో వారి ఖాతాల్లో జమ చేస్తాం.



వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామల దేవి

'ప్రజావాణి'లో వినతుల స్వీకరణ

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో అందే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో శిక్షణ కలెక్టర్ సలోనితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అధికారులకు అందించారు. ప్రజావాణి విభాగంలో 139 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అర్జీలను నిశితంగా పరిశీలించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ స్రవంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రమకు తగిన వేతనం అందించాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు శ్రమకు తగిన వేతనం అందజేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిని రెడ్డి అన్నారు. రిమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ వేతనాలను చెల్లించాలని సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి వినతిపత్రం అందజేశారు.

సురవరం మృతి తీరని లోటు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో సుధాకర్ రెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. జిల్లాతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ముడుపు నలినీ రెడ్డి, విలాస్, కుంటాల రాములు, అమీనా ఖాన్, మహబూబ్ ఖాన్, రమేష్ పాల్గొన్నారు.

బోథ్: కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం బోథ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించారు. ఇందులో సీపీఐ సీనియర్ నాయకులు గోవర్ధన్, మండల కార్యదర్శి ఎన్ నరేష్, పట్టణ కార్యదర్శి కార్తీక్, దాస్, భోజన, మున్సిఫ్ సాయిలు పాల్గొన్నారు.

హై లెవెల్ వంతెనల ఏర్పాటుపై సమీక్ష

● సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ఆదిలాబాద్ పట్టణంలో జలమయమైన లోలెవల్ బ్రిడ్జిలను హైలెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ శాఖ అధికారులతో సోమవారం కలెక్టర్ రాజర్షిషా క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించారు. దుర్గానగర్, కోజా కాలనీ, సుభాష్ నగర్ తదితర ప్రాంతాల బ్రిడ్జిలను హైలెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి శాశ్వత పరిష్కార మార్గంపై చర్చించారు. ఆయా శాఖలు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సర్వే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఇరిగేషన్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. బఫర్ జోనల్ పరిధిలో ఉన్న నివాసాలకు నోటిసులు జారీ చేయడంతో పాటు.. ఆర్ అండ్ బీ, ఎంసీహెచ్, ఇరిగేషన్, ఎంఆర్‌ఓ అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పడి చర్యలు చేపట్టాలని సూచించారు. నాలాల మీద అక్రమ నిర్మాణాలు, ఇరుకుగా మార్చిన ప్రదేశాలను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. ఈ అంశాలపై సమీక్షించేందుకు సెప్టెంబర్ 10 వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్‌డీఓ స్రవంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న సీఐ

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఇచ్చోడ సీఐ

నేరడిగొండ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఇచ్చోడ సీఐ బండారి రాజు హెచ్చరించారు. సోమవారం నేరడిగొండ పోలీస్ స్టేషనలో కోర్టికల్, లింగట్ల గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు, గ్రామస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సీఐ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గణపతి ఉత్సవాల్లో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు. జరిగిన అల్లర్లు సృష్టించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన డీజేలు సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గణపతి మండపాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరని, మండపం వద్ద సౌండ్ బాక్సులకు, మైక్ సెట్‌లకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద నిర్వాకులు మాత్రమే ఉండాలని ఇతరుల ప్రమేయం ఉండరాదన్నారు. అనంతరం ఇరు గ్రామాలకు చెందిన 20 మందిని బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇమ్రాన్, పోలీసు సిబ్బంది, ఉన్నారు.

గణేష్ ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆరే రవి తెలిపారు. సోమవారం మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. పదకొండు రోజుల పాటు వేడుకలను వైభవంగా జరపనున్నట్లు పేర్కొన్నారు.

నియోజకవర్గంలో పది వేల ఇందిరమ్మ ఇళ్లు

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ● ఉట్నూర్‌లో అట్టహాసంగా ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ ● తరలివచ్చిన మహిళలు



మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్



ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మహిళలు

ఉట్నూర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా పది వేల ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయించడం జరిగిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొమురం భీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. పీవీటీజీ గిరిజనుల కోసం 1090 ఇళ్లు, ఉట్నూర్ మండలంలోని గిరిజనులకు ఐటీడీఏ ద్వారా 270 ఇళ్లు , నియోజవర్గానికి కేటాయించిన 3500 ఇళ్లతో పాటు అదనంగా మరో 500 ఇళ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేయడంతో ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు ఇల్లు కల తీరలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుకను అందించడానికి సబ్ కలెక్టర్ ద్వారా పట్టా భూముల నుంచి లబ్ధిదారులకు ఇసుక అందించడం జరుగుతుందని, ఇసుక నెపంతో ఇళ్ల నిర్మాణానికి ఆలస్యం చేస్తే అలాంటి లబ్ధిదారుల ఇళ్లు రద్దు చేస్తామన్నారు. పీవో మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి మేరకు గిరిజన ప్రాంతాల ప్రజలకు అదనపు ఇళ్లు మంజూరు అయ్యాయని, అలాగే పివి టీజీలకు ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సబ్ కలెక్టర్ యువరాజు మర్మాట్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు కావడంతో పాటు అదనంగా 500 ఇళ్లు గిరిజనుల కోసం మంజూరయ్యాయని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టినందున ప్రజలు త్వరితగతంగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దార్ ప్రవీణ్, హౌసింగ్ ఏఈ వంశీ, ఏఎంసి వైస్ చైర్మన్ వసంతరావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల నుంచి అర్జీలు తీసుకుంటున్న పీవో ఖుష్బుగుప్తా

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

● గిరజన దర్బార్‌లో ఐటీడీఏ పీవో

ఉట్నూర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ప్రతీ సోమవారం గిరిజన దర్బార్‌కు వస్తున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు తమ తమ సమస్యలపై అందించిన అర్జీలను స్వీకరించారు. నార్నూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజమణి తనకు ఇంటర్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని, సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన సిడాం శ్రీకాంత్ ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉపాధి కల్పించాలని, బజార్‌హత్నూర్ మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన గెడం తేజస్విని తనకు సీఆర్టీ ఉద్యోగం ఇప్పించాలని, బజార్‌హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామానికి చెందిన ఆత్రం రూపబాయ్ తనకు భూమి పట్టా మంజూరు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజనుల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ నిర్వహణపై సమావేశం

● హాజరైన పర్యాటకశాఖ సలహాదారు ప్రొ.తిరుమలరావు

ఆదిలాబాద్(తాంసి), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మహిళలు ఎంతో దైవంగా భావించే బతుకమ్మ నిర్వహణపై తాంసి మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హైదరాబాద్‌కు చెందిన పర్యాటకశాఖ సలహాదారు ప్రొఫెసర్ తిరుమలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బతుకమ్మ పండుగలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి మహిళలకు వివరించారు. ఎలాంటి పాటలు పాడితే రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తారో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా ఉంటూ ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలి అన్నారు. తాంసిలో నిర్వహించే ఈ బతుకమ్మ కార్యక్రమానికి ప్రముఖ కళాకారులు విమలక్కతో పాటు పలువురు కళాబృందాలు రానున్నాయని పేర్కొన్నారు.



బాలింతను వాగును దాటిస్తున్న పైలట్ నవీన్ కుమార్

బాలింతను వాగు దాటించిన పైలట్

● వరద నీటిలో 102 అంబులెన్స్ వెళ్లలేక..

బోథ్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలోని పెద్దగూడ గ్రామానికి వెళ్లాలంటే వాగు అడ్డంగా ఉంది. వాగు వరద ఉధృతి వల్ల 102 అంబులెన్స్ వాహనం వెళ్లడం కష్టంగా మారింది. దీంతో వాహనం పైలట్ భగత్ నవీన్ కుమార్ బాలింత అయినా రేణుకకు పుట్టిన పాపను ఎత్తుకొని వాగు దాటించాడు. దీంతో పైలట్‌ను బాలింత బంధువులు అభినందించారు. అంతేకాకుండా ఆయన చేసిన సేవలను పలువురు గ్రామస్థులు కొనియాడారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పోటీలు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా టగ్ అఫ్ వార్, త్రో బాల్, క్రికెట్, రన్నింగ్, లాంగ్ జంప్, రిలే క్రీడ పోటీలు నిర్వహించారు. క్రీడా పాఠశాల, వ్యవసాయ కళాశాల, మహాత్మా జ్యోతిభపులే డిగ్రీ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ జి.మంజులత కార్యక్రమంలో పాల్గొని... క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసి జెండా ఊపి క్రీడలు ప్రారంభించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి సత్తాచాటారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్, సునీల్, ఫిజికల్ డైరెక్టర్ నాగమణి, బోధన, బోధనేతర సిబ్బంది, విధార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.